ఫలాలు

1. ఫలదీకరణం తర్వాత అండాశయం దేనిగా మారుతుంది?

జ. ఫలంగా

2. ఫలదీకరణం తర్వాత అండం దేనిగా మారుతుంది?

జ. విత్తనంగా

3. ఫలదీకరణం జరగకుండా అండాశయం ఫలంగా అభివృద్ధి చెందితే వాటినేమంటారు?

జ. అనిషేక ఫలాలు

4. అండాశయం కాకుండా మరి ఏ ఇతర పుష్పభాగం అయినా ఫలంగా మారితే దాన్నేమంటారు?

జ. అనృత ఫలం

5. పుష్పాసనం నుంచి ఏర్పడే అనృత ఫలం ?

జ. పైరస్ (యాపిల్)

6. పుష్ప వృంతం నుంచి ఏర్పడే అనృత ఫలం ?

జ. జీడి మామిడి

7. టెంక ఉన్న ఫలాలకు ఉదాహరణ?

జ. కోకాస్, జిజిపస్, టెర్మినేలియా

8. ఫలాల పక్వదశలో ఫలకవచం శుష్కమై పెలుసుగా గాని, గట్టిగా గాని ఉండే ఫలాలను ఏమంటారు?

జ. శుష్క ఫలాలు

9. శుష్కఫలాలు ఎన్ని రకాలు?

జ. 3. 1) శుష్క విధారక ఫలాలు 2)శుష్క అవిధారక ఫలాలు 3) బిదుర ఫలాలు

10. బహుపళదల, ఊర్ధ్వ సంయుక్త అండాశయం నుంచి ఏర్పడే శుష్క విధారక ఫలం?

జ. గుళిక

11. గుళిక-రకాలు?

జ.
1) పట విదారక గుళిక → అరిస్టలోకియా, కాల్చికమ్
2) కక్ష్య విదారక గుళిక → హైబిస్కస్, గాసీపియం
3) పట విభేదక గుళిక → దతూర
4) సరంధ్ర గుళిక → పెపావర్
5) పిక్సీడియం → అమరాంథస్, సెలోసియా

12. శుష్క అవిధారక ఫలాలు-రకాలు?

జ.
1) ఎఖీన్ → క్లిమాటిస్, నరమేలియా
2) కారియాప్సిస్ → జొన్న, మొక్కజొన్న, వరి
3) పెంకుగల ఫలం → అనకార్పియమ్, టర్మినేలియా
4) సిప్సిలా → ట్రైడాక్స్, హీలియాంథస్
5) సమారా → హిప్టేజ్, షోరియా

13. రెక్కలు ఉన్న శుష్క అవిధారక ఫలాన్ని ఏమంటారు?

జ. సమారా

14. విదారక, అవిధారక ఫలాల లక్షణాలను కలిగి ఉండే ఫలాలనేమంటారు?

జ. బిదుర ఫలాలు

15. బిదుర ఫలాలు-రకాలు?

జ.
1) లొమెంటమ్ → అకేసియా, మైమోసా పూడికా
2) కార్సిరూలిస్ → ల్యూకాస్, ఆసిమం
3) రెగ్మా → రిసినస్, క్రోటాన్
4) షైజోకార్ప్ → అబుటిలాన్, ఆల్థియా
5) క్రీమో కార్ప్ → కొరియాండ్రం

16. ఓ పూర్తి పుష్ప విన్యాసం నుంచి ఏర్పడిన ఫలాన్ని ఏమంటారు?

జ. సంయుక్త ఫలం

17. కంకి పుష్పవిన్యాసం నుంచి అభివృద్ధి చెందిన సంయుక్త ఫలాన్ని ఏమంటారు?

జ. సోరోసిస్. ఉదాహరణ: పైన్ ఆపిల్, జాక్‌ఫ్రూట్, మల్బరీ

18. హైపంథోడియం పుష్ప విన్యాసం నుంచి వృద్ధి చెందే సంయుక్త ఫలాన్ని ఏమంటారు?

జ. సైకోనస్. ఉదాహరణ: ఫైకస్

19. అనిషేక ఫలనాన్ని ప్రవేశ పెట్టిందెవరు?

జ. నాల్

20. పక్వ స్థితిలో ఉన్న కొన్ని పండ్లలో శ్వాసక్రియరేటు పెరగడాన్ని ఏమంటారు?

జ. క్లైమార్టిక్

21. ఓ మొక్క నుంచి ఎక్కువ సంఖ్యలో ఉన్న పుష్పాలను తొలగించడాన్ని ఏమంటారు?

జ. ఫ్లవర్ థిన్నింగ్